జీసీసీ రాష్ట్ర చైర్మన్‌కు అభినందనలు తెలిపిన పాంగి రాజారావు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : రాష్ట్ర జీసీసీ చైర్మన్గా నియమితులైన కిదారి. శ్రావణ్ కుమార్ కు అల్లూరి జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు పాంగి రాజారావు పుష్పగుచ్చాలందిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా పాంగి రాజారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మన్య ప్రాంతంలోని ప్రజాసేవకు అంకితం అవుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఎగిరిపుత్రుడికి కుటుంబ ప్రభుత్వం జీసిసి చైర్మన్గా నియమించడం ఎంతో శుభ పరిమాణం అని రాజారావు కొని యాడారు. ముఖ్యంగా గిరిజన సహకార సంస్థలోని గిరిజనులు పండించే అనేక రకాల అపరాల విక్రయాల్లోని దళారుల ముసుగులో పడి గిరిజనులు కష్టాన్ని నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గిరి పుత్రుల కష్టానికి తగ్గ ఫలితాన్ని అందించే విధంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బిసాయి. మూర్తి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కొర్ర.గాసి పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీహార్‌లో ప్రధాని మోడీతో మాట్లాడిన గంగమ్మ

దంపతులకు సన్మానిచిన గ్రామస్తులు

విశాలాంధ్ర - అరకులోయ : గిరిజన ప్రాంత ఉత్పత్తులు,అభివృద్ధి, గిరిజనా సమస్యలుపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ను గిరిజనుల తరపున తెలియజేసే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోడీతో కలిసి మాట్లాడే అవకాశం కల్పించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ కు ధన్యవాదములు తెలిపారు స్వాబి గంగమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది బిర్సా ముండ జయంతి సందర్భంగా అల్లూరి జిల్లా కొత్తభల్లుగూడ గ్రామంలో జరిగిన పీఎం జన్మన్ ప్రోగ్రాంలో వర్చువల్ గా ప్రధానితో గిరిజనుల అభివృద్ధి కోసం మాట్లాడటం జరిగిందన్నారు. గిరిజన స్థితి గతులు,వారి జీవన విధానం,అలాగే కట్టుబాట్ల పై సుదీర్ఘంగా ప్రధాని మోడీ ఆమె వివరించడంతో మెచ్చుకున్న ప్రధాని గత నెల ఝూర?ండ్ లో మరియు ఈనెల 15వ తారీకున బీహార్ లో జరిగిన బిర్సా ముండ జయంతి కార్యక్రమంలో ప్రధానితో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. ప్రధానితో గిరిజన ప్రాంత అభివృద్ధి, అంతరించి పోతున్న గిరిజనసంస్కృతి సంప్రదాయాలు పై వివరించడం జరిగిం దన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసు కొన్నట్లు ఆమె చెప్పారు. గిరిజన ప్రాంత సమస్యలు, కేంద్ర ప్రభుత్వానికి మోటో మరియు ట్రై ఫెడ్ సంస్థల ఆధ్వ ర్యంలో పాడేరు ప్రాజెక్టు అధికారి అభిషేక్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. గిరిజన ప్రాంత పివిటిజి గ్రామాలకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో చర్యలు జరుగుతున్నాయని గిరిజన ప్రాంత ఉత్పత్తులైన కాఫీ మరియు మిరియాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి,మంచి గిట్టుబాటు ధర వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటు న్నట్లు ఆ సభలో తెలియనట్లు ఆమె చెప్పారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ మోట, ట్రైఫెడ్ సంస్థ లకు గిరిజన పీవీటీజీ ప్రత్యేక రుణపడి ఉంటామన్నారు.

సచివాలయ కార్యదర్శులు, వెల్ఫేర్లతో రివ్యూ సమావేశం

విశాలాంధ్ర - అనంతగిరి : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ కార్యదర్శులకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసామని తెలిపారు ముఖ్యంగా ప్రభుత్వ ప్రాధాన్యత సర్వే అయినా ప్రతి ఇంటికి జియో టాకింగ్ చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్ మొబైల్ బ్యాక్ అకౌంట్ కచ్చితంగా ఉండాలని పంచాయతీ ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు ప్రతి పాఠశాల శానిటేషన్ పై వెల్ఫే రెస్టారెంట్లు సర్వే చేసి వాటి తాలూకు రిపోర్టు ఎప్పటికప్పుడు అందించాలని అంటున్నారు కరెంటు మేటర్‌కి సంబంధించి సిక్స్ స్టెప్ లో వాలిడేషన్ భాగంగా గిరిజన కుటుంబాలు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సదుపాయం పొందేందుకు అవకాశం ఉందని పొందేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ లబ్ధిదారులకు ఈ విషయం కోసం క్లుప్తంగా చెప్పాలని తెలిపారు సచివాలయ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయాలని ఉదయం 10:20కు సాయంత్రం ఐదు గంటలు తర్వాత హాజర్ నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అరకు పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖా ధికారి బ్రమ్మాజిరావు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అల్లూరి జిల్లా విద్యాశాఖాధికారి బ్రమ్మాజి రావు సూచించారు. సోమవారం ఆయన అరకు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని, వారానికి ఒకసారి అసెస్మెంట్స్ నిర్వహించి పరిశీలించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాల రిజిస్టర్లు తనిఖీ చేశారు. అపార్ ప్రోగ్రాస్ ఎంతవరకు పూర్తి చేసారని ప్రధానోపాధ్యాయులు ఎం.జాన్‌ని అడిగి తెలుసు కున్నారు. ఒకేషనల్ విద్య, ఐటి మరియు అగ్రికల్చర్ రికార్డ్స్ చూసి అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జీసీసీ చైర్మన్‌గా నియమితులు కావడం హర్షణీయం

విశాలాంధ్ర - చింతపల్లి : గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా కిడారి శ్రావణ కుమార్ నియమితులు కావడం హర్షనీయమని తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు అన్నారు. ఆ పార్టీ నాయకులు చిందాడ అప్పారావు (చిన్న), ఎర్ర బొమ్మల, కొమ్మంగి పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు మామిడి రాజబాబు, సుదర్శన్, పవన్ కుమార్ లతో కలిసి సోమవారం విశాఖ పట్నంలో శ్రావణ్ కుమార్ ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మన్య ప్రాంతంలో గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయుల పాత్ర కీలకం

ఐటీడీఏ పీఆర్ఓ రాములు

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అల్లూరి జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ఐటిడిఏ పిఆర్ఓ రాములు చేతులమీదుగా లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు వార్తలు సేకరించడమే కాకుండా సమ సమాజం మార్పుకు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. సమాజ మార్పుకు పాత్రికేయుల పాత్ర ఎంతో అవసరం అన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన చెప్పారు.ప్రజా సమస్యలపైపాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అన్ని మండలాల్లోపాత్రికేయులఐక్యత మరింత ప్రతిష్టంగా ఉండాలన్నారు. సమాజంపై సేవాభావంతో స్వచ్ఛందంగా పనిచేస్తున్న పాత్రికేయులపై పాత్రికేయుల హక్కులు చట్టాలు పరిరక్షణకుఅందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు టిమహేష్, కెకృష్ణారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పాత్రికేయ రంగంలో పని చేస్తున్న పాత్రికేయుల హక్కులు చట్టాలపై పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామన్నారు. దసబ్దాల కాలం నుండి పాత్రికేయ రంగాని నమ్మి పనిచేస్తున్న వారందరికీ అన్ని రకాల ప్రభుత్వ రాయితులు అందే అందుకు మా వంతు పనిచేస్తామన్నారు. పాత్రికేయుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 50 శాతం రాయితీ ఇల్లు స్థలాలు ప్రమాద బీమా అమలు చేసేవిదంగా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా వంతు కృషి చేస్తామన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతంలో ఉన్న పాత్రికేయుల సంక్షేమం కోసం మండలాల వారిగా నూతన కార్యవర్గాలు ఏర్పాటుకు అల్లూరు జిల్లా కేంద్రం పాత్రికేయులు కీలక పాత్ర వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరంవృదులకు చీరలు పంపిణి చేశారు. సంఘ సభ్యులు పిఆర్ఓ రాములకి సాల్వతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆకాశవాని అల్లూరి జిల్లా ప్రతినిధి పల్టసింగి సూర్యారావు,సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు, ఐటిడిఏ కెమెరామెన్ బహదూర్, ఏపిటిఆర్ఏ నాయకులు దుర్గారావు, దేవుడు బాబు, జనపరెడ్డి రమణ, సునీల్, రామచంద్ర రావు,ఆనంద్, అల్లూరి విలేకర్ల సంఘం నాయకులు ప్రేమ్ కుమార్, రామకృష్ణ, డేవిడ్ రాజ్, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు సీనియర్ పాత్రికేయులు గందేరు పారిజాతం, హర్ష జనపరెడ్డి, కోటేశ్వరరావు రాజ్ న్యూస్ జర్నలిస్ట్ అగతంబిడి రాజారావు, మిన్న నాయక్,పాంగి లక్ష్మేశ్వర రావు,పాంగి రాంబాబు, చుంచు రాజు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధి కాలేజీ విద్యార్థినికి వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరుకు చెందిన మధు చందన వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం సాధించింది. ఏరాల్లోకి వెళితే ఈ నెల నవంబర్ 16,17 తేదీలలో గుడివాడ యన్.టి.అర్. ఇండోర్ స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2024-25,పోటీలలో అండర్ 19 విభాగంలో o87 కేటగిరి లో మన చింతూరు. కస్తూరిబా గాంధి కాలేజీ విద్యార్థిని గుత్తుల మధుచందన బంగారు పతకం సాధించింది. అలాగే డిసెంబర్ 9 నుంచి 15 వరకు ఢిల్లీ లో జరగబోయే 68 జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2024-25, పోటీలకు ఎంపిక అయింది.

గిరిజననేతరులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - ఎటపాక : గిరిజననేతరులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలనీ సీపీఐ అధ్వర్యంలో ఎటపాక మండలం లక్ష్మీపురం సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు మాట్లడుతూ ఏజెన్సీ లో గిరిజనుల తో పాటూ నివసిస్తున్నగిరిజన నేతరులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గతం లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు గిరిజనులకు, గిరిజనేతరులకు పక్కా ఇండ్లు మంజురయ్యారయ్యాయని, విలీనం ప్రభావంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో మన మండలాలని కలిపారని దీంతో గిరిజనేతరులుకు ఒక్క ఇండ్లు కూడా మంజురవ్వలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇండ్లుమంజూరు చేస్తుందని, ప్రతీ ఒక్క పేదవాడికి గృహం నిర్మించే విధంగా ప్రభుత్వం గృహాలుమంజూరు చేసిందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఏజెన్సీలోని నివసించే అర్హులైన గిరిజన , గిరిజనేతరులకి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో అప్షన్ సభ్యులు ఎస్కే ముబీన్, గుండ మల్ల రమేష్ బాబు, గద్దం వెంకటేష్ పాల్గొన్నారు.

దశలవారీగా అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం

మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : దశలవారీగా అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఆరునెలల కాలం అయినందున సమస్యల పరిష్కారం కోసం కొంత సమయం ఇవ్వాలని అంగన్‌వాడీలను కోరారు. సమ్మెలు, ఆందోళన వలన సమస్యలు పరిష్కారం కావన్నారు.సమ్మెలు చేసి కేంద్రాలు మూసివేయడం వలన గర్భవతులు, బాలింతలు, ప్రీ స్కూల్ చిన్నారులకు పోషకాహారం అందడానికి ఆటంకం కలుగుతుందన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది కి గ్రాట్యుటీ చెల్లింపు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. రాష్ట్రంలో 55607 అంగన్‌వాడీల కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 531446 గర్భవతులు, బాలింతలకు పోషకాహార సేవలు అందుతు న్నాయన్నారు. అంగన్‌వాడీల పనితీరు అభినందనీయమన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమ్మెలు, ఆందోళనలకు జోలికి వెళ్ళకుండా అంగన్ వాడీ సిబ్బంది సానుకూల దృక్ప థంతో ఆలోచించి లబ్ధి దారులకు సేవలు అందించాలన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణములోని పేదలకు రెండుసెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని,ఇల్లు నిర్మాణం పూర్తి కోసం రూ 5లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి. సురయ్యఅన్నారు. సోమవారం పట్టణములోని పలు వార్డుల్లో ఇల్లులేని పేదలతో కలిసి పలు సచివాలయాలలో వినతి పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సె%శీ%ట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు, ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, ఖాతర చేయకుండా ప్రభుత్వం ముందుగా వెళ్ళింది,కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలిఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సముఖముగా చూపలేదన్నారు, పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు, ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు ఎవరు కూడా ఇంటి నిర్మాణం చేపట్లేదు, వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలునిరుపయోగంగామారాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికార%శీ% లోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది, ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం మంజూరుకి చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బెలగాం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద పట్టణంలోని పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని, ఇల్లు నిర్మాణం పూర్తి కోసం రూ5.లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే ఆందోళన కార్యక్రమంలో భాగంగా సిపిఐ నాయకులు, ఎఐటీయుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో బెలగాం చర్చివీధిలో గల 10వ సచివాలయం వద్ద పట్టణ పేదలతో సచివాలయం కార్యదర్శి ప్రసన్నకు అర్జీలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ, 5లక్షలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం పట్టణంలో 19, 20 వార్డులలో ప్రజలలోకి ప్రచారంచేస్తూ, గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, ఖాతరు చేయకుండా ప్రభుత్వం ముందుగా వెళ్ళిందని, కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సముఖంగా చూపలేదని అన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారని, ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు ఎవ్వరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని, వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని, ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ5.లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ, నీటిపారుదల వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, జిల్లా చేతివృత్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, ఎపి రైతు సంఘం నాయకులు ఈ.వి నాయుడు, బీపురువల్లి విజయ్ కుమార్, లక్ష్మి, పావని, దుర్గ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : నగర పంచాయతీ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పట్నాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం పేదలకు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి బిడితి అప్పలనాయుడు మాట్లాడుతూ జగనన్న కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలని, త్రాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని మరియు పట్టణంలో పేదలకు రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నా సమయంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు పల్లా కొండలరావు కు బాధితులు సమస్యను వివరించగా తక్షణమే స్పందించి రోజుకు రెండు ట్యాంకల నీరు ఇచ్చుటకు మరియు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పిలిపించి రాత్రి వేళల్లో కరెంటు సమస్య వస్తే తక్షణమే స్పందించి విద్యుత్తు సరఫరా ఎటువంటి ఆటం లేకుండా చూడాలని తెలుపుతూ లబ్ధిదారులకు హామీ త్రాగునీటి సమస్యపై భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే అంశం మీద సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కార్యదర్శి బిడితి అప్పలనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలకొండ పట్టణంలో సుమరు పంతొమ్మిది వందల మంది పేదలకు లుంబూరు వెళ్ళు దారిలో ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ చేసింది. ఆ సందర్భంలో ఉన్న అధికారులు భూగర్భ జలాల స్థితిగతులు గాని, త్రాగు నీటి ప్రజా అవసరాలు గాని గుర్తించకుండా జగనన్న ఇల్ల స్థలాల సముదాయానికి భూ సేకరణ జరిపారని ప్రధానంగా త్రాగునీటి సమస్యను పరిగణలోకి తీసుకుపోవడంతో ఆనాడు లబ్ధిదారులతో బలవంతంగా ఇల్లు కట్టించారని వారు నేడు చాలా ఇబ్బందులకు గురి అవవలసి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బల్బులు పాడైపోతే కొత్తగా ఏర్పాటు చేయుటకు కాంట్రాక్టర్కు మున్సిపాలిటీ వారికి మధ్య ఎటువంటి అనుసంధానం జరగలేదని దీనివల్ల సమస్య పరిష్కారం కాక చీకట్లో విష తులిత పాములు పురుగుల మధ్య పునాదులు వేసి ఇల్లు కట్టక తుప్పలు డొంకల తో ఉన్న స్థలం మధ్య నివాసం చేయడం చాలా కష్టంగా ఉందని కావున తక్షణమే స్పందించి వారి మౌలిక సదుపాయాలు తీర్చాలని పట్టణ నగర పంచాయతీ కమిషనర్ గారికి విజ్ఞాపన చేయడం జరిగింది. సమస్య శాశ్వత పరిష్కారానికి నిపుణులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పి. తవిటి రాజు, సిహెచ్ కృష్ణకుమారి పద్మావతి లక్ష్మి కె రాజు డి నాగమ్మ షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : సిపిఐ ఆధ్వర్యంలో ఈ రోజు సోమవారం రాష్ట్ర పిలుపు మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు మరియు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే మన్మధరావు ఆధ్వర్యంలో పోల్ల సచివాలయంలో లబ్ధిదారులతో కలిసి రెప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు కూరంగి గోపినాయుడు, వ్యవసాయ కార్మిక బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ మరియు వివిధ ఊర్ల గిరిజనులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : వైద్య ఆరోగ్యశాఖ లో భాగమైన 104 సేవల ఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆ యూనియన్ నాయకులు డి. ఆనందరావు,బి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలోను ఎన్నో ప్రకృతి విపత్తులు వచ్చిన సమయంలో మేము ఎన్నో ఇబ్బందులువడి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించామని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని 104 ఉద్యోగుల యూనియన్ 14 రోజుల నుంచి వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా కూటమి ప్రభుత్వంలో ఎటువంటి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 104 వాహనాలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని,104 సర్వీసులో పనిచేస్తున్న డిఎస్సీఆర్వోఆర్ (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలన్నారు.2020సం.లో విధుల్లో చేరిన డ్రైవర్, డేటాఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. అరబిందో యాజమాన్యం నిర్లక్షంగా వ్యవహరించి ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్లు ఎరియర్ల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.పిఎఫ్ %ఱ% ఈఎస్‌ఐలు అరబిందో యాజమాన్యం వాటా యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు వసూలు చేసిన యాజ మాన్యం వాటా ఇప్పించాలని, జీవో నెంబర్ 44, 59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ గతంలో పాత యాజమాన్యమే కట్టిందని తెలిపారు. వాహనల ఫిట్, ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు.

మండల స్థాయిలో పీజీఆర్ఎస్

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పిజిఆర్ఎస్) మండల స్థాయిలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పిజిఆర్ఎస్ నిర్వ హిస్తుండగా మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు, మండల స్థాయిలో తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలు మండల స్థాయిలోను, మున్సిపాలిటీ స్థాయిలోను ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో సమర్పించాలని ఆయన సూచించారు. అనవసర వ్యయ ప్రయాసలకు ఓర్చి దూర ప్రాంతాల నుండి రావలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై కుదిరిన ఒప్పందాల జీవోలు తక్షణమే ఇవ్వాలి : సిఐటియు

విశాలాంధ్ర - చింతూరు : రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం చేయాలని గత ఐదేళ్లుగా జరిగిన ఆందోళనలో భాగంగా గత ఫిబ్రవరిలో వైద్య శాఖ ఉన్నతాధికారులు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి కొన్ని ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని, ఆ ఒప్పందాలకు సంబంధించి జీవోలు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్మికులు చింతూరు సెంటరు నుండి ఐటిడిఎ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఐటీడీఏ వద్ద ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్నారని, అందరూ ఎనిమిది గంటల పని చేస్తే ఆశా కార్మికులు 24 గంటలు పని చేయడం జరుగుతుందని, కానీ ప్రభుత్వాలు,అధికారులు వారి శ్రమను గుర్తించే దాంట్లో నిర్లక్ష్యతగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది ఆశ వర్కర్లను 60 సంవత్సరాలు పూర్తవు గానే రిటైర్మెంట్ చేస్తున్నారని అటువంటివారికి ఏ రకమైనటువంటి బెనిఫిట్ లేదని అన్నారు. కొంతమంది ఆశ వర్కర్లు విధి నిర్వహణలో చనిపోతున్నారని వారికి బీమా సౌకర్యం కూడా వర్తించట్లేదని అన్నారు. పనిచేయని సెల్ ఫోన్లు ఇచ్చి ఫీల్డ్ వర్క్ చేయాలని, రిపోర్టులు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని దానితో ఆశా కార్మికులు మానసికంగా కృంగిపోతున్నారని అన్నారు. ఆరోగ్యం బాగో లేకపోయినా, కుటుంబాల అవసరాల రీత్యా సెలవులు పెట్టుకోవడానికి అవకాశం లేదని అన్నారు. 14 రకాల రికార్డులు ఆశ వర్కర్లు నిర్వహిస్తున్నారని, ఆ రికార్డులకు సంబంధించి ప్రభుత్వమే సరాపర చేయాల్సి ఉండగా ఆశ వర్కర్లకు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసి వేతనంలో నుండి కొనిస్తున్నారని అన్నారు. వీటన్నిటి పరిష్కారం కొరకు గత ఫిబ్రవరిలో ఉన్నతాధికారులతో జరిగినటువంటి చర్చల్లో కొన్ని ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని వాటికి సంబంధించి జీవోలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా కార్మికుల శ్రమను గుర్తించి కనీస వేతనాలు 26,వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 60, వేలు జీవో ఇవ్వాలని, బెనిఫిట్ ఇవ్వకుండా రిటైర్మెంట్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆరు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వేతనంతో కూడిన మేటర్నిటీ, మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, అత్యవసర సమావేశాలకు టిఏడిఏలు ఇవ్వాలని, 62 సంవత్సరాల వయోపరిమితి జీవో ఇవ్వాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్ ఇచ్చి,రికార్డ్స్ ప్రభుత్వమే సరాపర చేయాలని, రిటైర్మెంట్ అయిన, చనిపోయిన ఆశా కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఏవో రాజశేఖర్ గారికి అందించడం జరిగింది.ఏవో పి ఓ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆశా కార్మికుల సమస్యలు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు పీహెచ్సీల ఆశా నాయకులు ముత్తమ్మ, నూతన, సుజాత, శ్రీదేవి, లక్ష్మి, జయ, ఉష, రేణుక, ఝాన్సీ, నర్సమ్మ, సన్మతి, సత్తెమ్మ, అనిత, భద్రమ్మ, తిరుపతమ్మ, కవిత, మంజు, కళ్యాణి, రాధా, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లు (1200రోజులు) పూర్తి చేసుకున్న జిల్లెళ్ళమూడి అమ్మప్రసాద వితరణ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లెళ్లమూడి అమ్మ సేవాసమితి (పార్వతీపురంప్రాంతంలో జిల్లెళ్ళమూడిలో అమ్మదగ్గర భాషాప్రవీణ చదువుకొని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలుచేసి పదవీ విరమణచేసిన తెలుగుపండితులు) పేరిట అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆగస్టు 6, 2021న కార్యక్రమాన్ని పార్వతీపురంలో అందరికీ ఉపయోగపడే జిల్లా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన వారు ఒకరోజు కూడా విరామం లేకుండా సోమవారం నాటికి దిగ్విజయంగా 12 వందల రోజులు పూర్తి చేసుకున్నారు. విశ్వజనని జిల్లెళ్ళమూడి అమ్మ అనుగ్రహంతో నిర్విఘ్నంగా, నిరంతరాయంగా నేటికి వెయ్యిరోజులు పూర్తయిందని అమ్మా సేవాసమితి సభ్యులు తెలిపారు. జిల్లెళ్లమూడి అమ్మ సేవాసమితి - పార్వతీపురం సభ్యుల సమిష్టికృషి, దాతల సహాయ సహకారాలతో ఈకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందన్నారు. "నీకున్నది తృప్తిగా తిని యితరులకు ఆదరంగా పెట్టుకో" అన్న జిల్లెళ్లమూడి అమ్మ ఆశయాల్ని నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమాన్ని ప్రారంభించామని అధ్యక్ష,కార్యదర్శులు గంటేడ సోమేశ్వరరావు, గంటేడ చిన్నం నాయుడులు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన నిరుపేదలు, వృద్ధులు, గర్భిణీస్త్రీలు, గిరిజన మహిళలు, వారి సహాయకులు రోజుకు 100 నుండి 200 మంది వరకు ఈఉచిత భోజనం వలన ఆకలి తీర్చుకుంటున్నారన్నారు. ఇది మాకెంతో సంతృప్తి కలిగిస్తుందని అమ్మ సేవా సమితి సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేసారు. 12వందలరోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టరు బి. వాగ్దేవి హాజరై ఆమెచేతుల మీదగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇంత అద్భుత కార్యక్రమంను జిల్లా ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న అమ్మ సేవా సమితి సభ్యులను అభినందించారు. అన్నదానం - మహాదానం"మానవ సేవే-మాధవ సేవ" అన్న మాటలను కార్యరూపం దాలుస్తున్న సభ్యులంతాధన్యులని, అమ్మ వారందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. ఈ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లెళ్ళమూడి సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు సోమేశ్వరరావు, చిన్నం నాయుడులతో పాటు సిహెచ్. త్రినాధరావు, భవిరిపూడి శ్రీరామమూర్తి నాయుడు, బడే శ్రీరాములు, డి.గణపతిరావు, జి. జగన్నాధం నాయుడు, జి.అప్పలరాజు, పి.చిన్నంనాయుడు, బి.తిరుపతిరావు, ఎ. సర్వేశ్వరరావు, బి.గౌరినాయుడు, దాలి నాయుడు, పైడిరాజు, అప్పలనాయుడు, ఎస్. త్రినాధరావు, బోటు రామకృష్ణ, ప్రకాశరావు, తిరుమలాచారి, కృష్ణారావు, సిరికి త్రినాధరావు తదితరసభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కురుపాం : సైబర్ నేరాలు, మహిళా భద్రతపై విద్యార్థులకు, యువతకు అవగాహన ఉండాలని నీలకంఠపురం ఎస్సై నీలకంఠరావు సూచించారు. సోమవారం మండలంలోని ధర్మలక్ష్మీపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, ఇతరత్రా నేరాల పట్ల అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అక్కిన, వార్డెన్ సన్యాసి రావు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాలలో భక్తుల తాకిడి

విశాలాంధ్ర - జియ్యమ్మ వలస : మండలంలో గల ఇటిక, అంకవరం, రావాడ ఇటిక పెదబుడ్డిడి తదితర శివాలయాలలో కార్తీక మూడవ సోమవారం అయినందున భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఇది ఇలా ఉంటే రావాడలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లజాము నుండే మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని బారులు తీరి ఉండడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో కిక్కిరిసిపోయింది. విద్యార్థులకు సెలవు కావడంతో పక్కనే వట్టిగడ్డ రిజర్వాయర్ ఉండడంతో గుమ్మలక్ష్మీపురం కురుపాం గరుగుబిల్లి మండలాల నుంచి వచ్చిన భక్తులతో పిక్నిక్ సందడి నెలకొంది. చుట్టు పక్కల ఉన్న తోటలలో వనభోజనాలు ఏర్పాటు చేసుకుని సంబరాలలో మునిగిపోయారు.

20న ఐటీడీఏ స్థాయి పోటీలు

విశాలాంధ్ర - సీతంపేట : జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన క్లస్టర్ స్థాయిలో జరిగిన వివిధ క్రీడా పోటీలు మరియు వ్యాసరచన చిత్రలేఖనము పోటీల్లో క్లస్టర్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 20వ తేదీన ఐటీడీఏలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించబోయే ఐటిడిఏ స్థాయి పోటీలకు హాజరుకావాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐటిడిఏ స్థాయిలో జరిగే పోటీలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.

గిరిజన విద్యార్థుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత

విశాలాంధ్ర - బెలగాం : మన్యం జిల్లాలో జరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే భాద్యత వహించాలని పలువురు విద్యార్థి, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, గిరిజన వసతి గృహాల్లో ఎఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేసారు. ఎఎన్ఎంల నియామకం ఫైల్ పై మొదటి సంతకం పెట్టమన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట అమలు కాలేదని అన్నారు. మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు పది లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని, రావడ రామభద్రపురం గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం ఐటిడిఎ పిఓ అసుతోష్ శ్రీ వస్తావ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పండు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగునాయుడు, జి. సూరయ్య, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కూరంగి సీతారాం, సిపిఐ నాయకులు జీవన్న, ఎఐటియుసి నాయకులు ఆర్వీఎస్ కుమార్, సింహాద్రి దుర్గారావు, మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా చేస్తున్న 220 లీటర్ల నాటుసారా స్వాధీనం..కేసు నమోదు

విశాలాంధ్ర - కురుపాం : ఒడిశా నుండి కురుపాం వైపు అక్రమంగా తరలిస్తున్న 220 లీటర్ల నాటు సార ను,ఆటోను మాలతమ్మ గుడి సమీపంలో స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పి. నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగు పురం గ్రామ సందర్శన నిమిత్తం వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటోను మాలతమ్మ గుడి సమీపంలో అనుమానస్పదంగా ఆపగా గుమ్మలక్ష్మీపురం మండలం గొరడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆటోలో ఐదు లారీ ట్యూబ్లో మరియు క్యాన్లో మొత్తం 220 లీటర్లు నాటుసారా ను తీసుకొని వస్తుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి రిమైండకు తరలించామని తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 156 వినతులు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 156 వినతులు అందాయని జిల్లా కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపారు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోతోష్ శ్రీవాస్తవలు అర్జీలు స్వీకరించారు. ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలను త్వరితన పరిష్కారం చేయాలని వారు కోరారు. మండల స్థాయి అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ పరిశీలించిన ఎంపీడీవో మల్లిఖార్జునరావు

విశాలాంధ్ర - కొమరాడ : అనుమతులు లేకుండా ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలిస్తే చర్యలు తప్పు అని సోమవారం కూనేరు రాంబద్రపురం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నంత అధికారులు ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్ లో పరిశీలించడం జరుగుతుందని మండలంలో ఒక ఇసుక రీచ్ ఉంది కాబట్టి ఉచిత ఇచ్చుక తీసుకెళ్లే వారందరూ ప్రతి గ్రామ సచివాలయంలో ఇసుక సంబంధించిన పత్రం తీసుకొని ఇసుక రీచ్ కి పట్టుకొని రావాలని లేదంటే ఉచిత ఇసుక తీసుకెళ్లే పరిస్థితి ఉండదని ప్రతి ఒక్కరూ ఉచిత ఇసుక సంబంధించిన పత్రం పట్టుకొని రావాలని ఆయన అన్నారు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల నుండి గ్రీవెన్స్ స్వీకరించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలోసోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్దఎత్తున వినతులు అందాయని, వికలాంగుల నుండి ప్రత్యేకంగా గ్రీవెన్స్ తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక తెలిపారు. ఈసందర్భంగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.సాలూరు మండలం జిగిరాం గ్రామానికి చెందిన టి. నరసింహులు, సాలూరుకు చెందిన గొర్లె వెంకటరావుకు వినికిడి పరికరం,పార్వతీపురంకు చెందిన కె. మోహనరావుకు మూడు చక్రాల సైకిలును జాయింట్ కలెక్టర్ శోభిక అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగ శాఖజిల్లా అధికారులు పాల్గొన్నారు.

చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - సీతానగరం/పార్వతీపురం : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలు మేరకు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సభ్యత్వ నమోదు కొనసాగుతుంది. మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదుచురుగ్గా జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, సత్యంనాయుడు, వేణుగోపాలరావు తెలిపారు. మండలంలోని పాపమ్మ వలస సక్షమంలో సర్పంచ్ మరడాన. గౌరునాయుడు, తెలుగుదేశం కార్యకర్తలు సమక్షంలో దొడ్డి సత్యనారాయణ గత రెండురోజులుగా 70 మందికి నూతన సభ్యత్వం చేసారని తెలిపారు. అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలిపారు. పార్వతీపురం పురపాలక సంఘ పరిధిలోని కొత్త వలస నందమూరి కాలనీ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం కౌన్సిలర్ బొత్స ఆనంద సీనియర్ నాయకులు బలగమధు ఆధ్వర్యంలో చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతడాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల పట్ల నరేంద్ర మోడీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు

విశాలాంధ్ర - మక్కువ : రైతు కూలి సంఘం గిరిజన భవన్ నుండి మార్కెట్ షెడ్ వరకు ర్యాలీ చేసి అనంతరం రైతు కూలి సంఘం జిల్లా ధ్యక్షుల ఊయక ముత్యాల్ను అధ్యక్షతన సభ జరిగింది.ప్రధాన వక్తగా విచ్చేసిన రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఉంటానని హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ గిరిజనులు అడవుల్లో ఉండాలంటే వాళ్ళ హక్కులను నిరూపించుకోవాలని ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అడవుల్లో బ్రతికే గిరిజనుడిని 30 సంవత్సరాల క్రితం భూమిపన్ను చూపించమని అడిగితే వాళ్ళు ఎలా చూపించగలరు అని విమర్శించారు. మరోవైపు గిరిజన బాలికలు బ్రతుకు తెరువు కోసం హోటల్లో వెయిటర్ లు గా పనిచేస్తున్న పరిస్థితి కనిపిస్తుందని వాళ్లు బయట ప్రాంతం వ్యక్తుల చేతిలో మోసపోతున్నారు. గిరిజన చదువుకున్న విద్యార్థులు మళ్లీ పోడు వ్యవసాయమే చేసుకుంటు న్నారని అన్నారు. ఝూర?ండ్ నుంచి కేరళ వరకు జరిగిన గిరిజన ఉద్యమాలలో అనేక మంది త్యాగాల ఫలితంగా కొంతవరకైనా గిరిజనులు చదువుకోగలుగుతున్నారు. కొంతవరకు తమ హక్కులను సాధించుకోగలిగారు. అయితే సాధించు కోవాల్సిందే చాలా ఉందని నేడు ఇంకా పెద్ద మొత్తంలో విదేశీ కార్పొరేట్ మైనింగ్ కంపెనీలు అడవులను దోచుకోవడానికి వస్తున్నాయని వాటిని ఎదుర్కోవడానికి అందరూ సంఘాల్లోకి సమయతమై పోరాటాలు చేసినప్పుడే గిరిజనులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ 1991 నుండి అనేక భూ పోరాటాలు చేసామని అప్పటినుంచి కూడా సంఘ నాయకులను చంపడానికి భూస్వామ్య వర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అలాంటి దాడుల్లోనే 1999 నవంబర్ 17 న కామ్రేడ్ జన్ని తిరుపతి అమరుల య్యారని అన్నారు. ఈరోజుకి కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక బంజరు పోరంబోకు భూములు భూస్వాముల, పెత్తందారుల చేతుల్లో ఉన్నాయని వాటి కోసం పోరాడితే తప్పుడు కేసులు బలయించి అరెస్టులకు పాల్పడుతున్నారని వీటిని మనమందరం కలిసికట్టు గా ఎదురుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు పి. శ్రీనాయుడు, ఎం. భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు పి. అసిరి, కే.వెంకటస్వామి, గిరిజన సంఘం నాయకులు ఎం.చెంచు, కందుల వదం గ్రామ సర్పంచ్ తాడంగి కన్నం నాయుడు, దుగ్గేరు ,మూలవలస, మెండంగి తదితర గ్రామాల నుంచి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. గిరిజన కళాకారులు గిరిజన కళా నృత్యాలు ప్రదర్శించారు. విప్లవ గీతాలు పాడారుదుగ్గేరు ,మూలవలస, మెండంగి తదితర గ్రామాల నుంచి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. గిరిజన కళాకారులు గిరిజన కళా నృత్యాలు ప్రదర్శించారు. విప్లవ గీతాలు పాడారు.

ఉపాధ్యాయుల మీద ప్రభుత్వ అధికారుల కక్షసాధింపు తగదు : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - పార్వతీపురం : రాష్ట్ర విద్యాశాఖ అధికారుల తీరు ఉపాధ్యాయులమీద కక్ష సాధించుకునే తీరులోనే ఉందని అందువల్లనే అనవసరమైన విషయాల మీద చర్చకు తావిస్తూ ఉపాధ్యాయులను బలిపశువుగా చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, బాలకృష్ణలు తీవ్రంగా విమర్శించారు. ఉన్నత పాఠశాలల పని వేళలు దశాబ్దాల నుండి రోజుకు 7 గంటల చొప్పున శాస్త్రీయంగా నిర్ణయించడం జరిగిందని, విద్యార్థులు వారి వారి ఇండ్ల వద్ద చదువు కోవడానికి కూడా వెసులుబాటు కలుగుతుందని తెలిపారు, ప్రస్తుత విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల చదువు పట్ల నిజమైన అపేక్ష ఉన్నట్లయితే ఉపాధ్యాయులను పూర్తిగా బోధనేతర పనులనుండి మినహాయించి విద్యార్థుల పట్ల వారి నిబద్ధతను వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలలో ఒకే స్లాబ్ లో ఇంటి అద్దె అలవెన్స్ పొందుతున్న ఉపాధ్యాయుల మధ్య చిచ్చు పెట్టడానికి జనాభా ప్రాతిపదికన బదిలీల్లో అసంగతాలను కల్పించడం అనాలోచిత నిర్ణయమని ఇలాంటి అనవసరమైన గందరగోళాలకు ఉపాధ్యాయులకు లోను కానివ్వకుండా చూడాలని వీరు ప్రభుత్వ అధికారులను కోరారు. ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని దెబ్బతీసే చర్యలకు తెరతీయవద్దని హితవు పలికారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మునిసిపల్ జగన్నాధపురం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ప్రతీ రోజూ ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించు కుంటున్న వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీల వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. దీర్ఘకాలిక రోగులను పరీక్షించేటప్పుడు వారి ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడుతుందో పర్యవేక్షించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. అదే సందర్భంలో అక్కడకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని తగు సూచనలు చేశారు. వారికి వైద్యాధికారి వైద్య పరీక్షలు జరిపారు. వార్డులో రక్తహీనతకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ తీసుకుంటున్న గర్భిణినితో మాట్లాడి ఆరోగ్యస్థితి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గర్భిణీ పర్యవేక్షణ విషయమై ఆరా తీశారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ ల్యాబ్ లో వైద్య పరికరాల పనితీరును, రియేజంట్స్ పరిశీలించారు. ల్యాబ్ పరీక్షల నివేదికలు సకాలంలో అందజేయాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి క్షేత్ర స్థాయిలో వినియోగించే తేదీలు వయల్స్ పై నమోదు తప్పనిసరి అని ఆదేశించారు. ఐఎల్ఆర్ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. మందుల నిల్వలు పరిశీలించి కాలపరిమితి చేరువలో ఉన్న వాటిని సద్వినియోగం చేయాలన్నారు. కుక్కకాటు, పాముకాటు మందుల లభ్యత పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు జరిపి ప్రగతి నివేదికలు పురోగతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పిహెచ్సీ వైద్యాధికారి జె. పరిమళ, డిఎస్ఓ శంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

శిశువు బరువు పెరుగుటకు వైద్యుల కృషి

ఏజెన్సీ ఆసుపత్రిలో ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం

విశాలాంధ్ర - కూనవరం : తక్కువ బరువుతో జన్మించిన శిశువును కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పది రోజుల్లో బరువు పెరిగేలా చేసి శిశువుని క్షేమంగా కాపాడారు.వివరాలు ఇలా ఉన్నాయి చింతూరు మండలం లక్కవరం గ్రామానికి చెందిన పూసం ధనలక్ష్మి సెప్టెంబర్ 3న చింతూరు ఆస్పత్రిలో మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. అయితే ఆబిడ్డ పుట్టినప్పుడు 2.8కేజీలు మాత్రమే ఉంది. అంతేకాకుండా క్రమక్రమంగా బరువుతగ్గిపోతూ బలహీనపడి 66 రోజులకి 2.3 కిలోలకి చేరింది. దీంతో వైద్యుల సూచన మేరకు తల్లిదండ్రులు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న నవజాత శిశుకేంద్రంలో ఈ నెల 9న చేర్పించారు.సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు నేతృత్వంలో ఎస్ ఎన్ సీ యూ చిన్న పిల్లల వైద్యురాలు డా. ప్రజ్వల, పీడియాట్రిషియన్ దా కార్తిక్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది పది రోజుల పాటు మెరుగైన వైద్యసేవలందించడంతోపాటు శిశువు బరువు పెరిగేందుకు కృషి చేయడం జరిగింది.ఫలితంగా సోమవారం నాటికి ఆ బిడ్డ 3కేజీల100గ్రాములు బరువు పెరగి ఆరోగ్యంగా ఉండంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు. కాగా బిడ్డ ఆరోగ్యం పై డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి పుల్లయ్య ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకొని వైద్యులకు పలుచూసిన ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా మహేష్ బాబు మాట్లాడుతూ కూనవరం నవ జాతి శిశు కేంద్రంలో బరువు తక్కువతో అనారోగ్య చిన్న పిల్లలకు అందించడం ఇటీవల కాలంలో బరువు తక్కువతో పుట్టిన బిడ్డలకు వైద్య సేవలు అందించడం ఇది రెండో కేసు అని ఆయన తెలిపారు.గైనకాలజిస్ట్ డాక్టర్ పి శ్వేత డాక్టర్ తేజ ఎస్ఎన్సియు స్టేట్ జోనల్ మేనేజర్ అమీర్ అహ్మద్, ఎస్ఎన్సియు సిబ్బంది కే.ఇందు, పి.సాయమ్మ, దుర్గమ్మ, ఏ శ్రీవల్లి, బి.మౌనిక, కే సత్యపావని, ఆయా భద్రకాళి పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై ఆన్ లైన్‌లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం, వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నాగపూర్ లోని రాజీవ్ గాంధీ జాతీయ మేధో సంపత్తి నిర్వహణ సంస్థ సహకారంతో మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు మరియు డిజైన్ ఫైలింగ్ అనే అంశంపై ఆన్ లైన్ లో అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. నాగపూర్ నుంచి రిసోర్స్ పర్సన్‌గా పేటెంట్స్, డిజైన్ అసిస్టెంట్ కంట్రోలర్ డా. భరత్ ఎన్ సూర్యవంశీ,మేధో సంపత్తి హక్కులు(ఐ పి అర్)డ పేటెంట్లు ,డిజైన్ ఫైలింగ్ పై ఆన్లైన్ లో అధ్యాపకులకు,విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మేధో సంపత్తి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, స్టార్టప్ ,ఎంట్రీప్రేన్యూర్ షిప్ అభివృద్ధికి నవ కల్పనలకు పేటెంట్స్, రచనలకు కాఫీ రైట్స్ అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు ముల్లి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక కళాశాలల నుండి సుమారు 200 మందికి పైగా అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ఆన్ లైన్ వెబినార్ లో పాల్గొన్నారని తెలియజేశారు. అనంతరం అధ్యాపకుల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి. హారతి వందన సమర్పణ చేశారు.

జిల్లా ఇన్చార్జ్ మంత్రి, గిరిజన శాఖ మంత్రిని కలిసిన శేఖర్ పాత్రుడు

విశాలాంధ్ర - కొమరాడ : జిల్లా ఇన్చార్జ్ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చం నాయుడు గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడ సంధ్యారాణి కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి తోపాటు సోమవారం విజయవాడలో మంత్రులు చాంబర్లో తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్ పాత్రులు మంత్రులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేఖలతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో తూర్పు కాపు నామినేట్ పదవులు నన్ను ఒకటిగా నియమించడం చాలా సంతోషకర విషయం తెలుగుదేశం పార్టీకి జాతీయ నాయకుడికి నవ్యాంతర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ రుణపడి ఉంటానని అలాగే నా పైన ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ఆయన అన్నారు ఈయనతోపాటు పాట్లూరు వెంకట్ నాయుడు అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికారి ప్రతినిధి కృష్ణ బాబు ఉన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్ 79 వినతులు

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ, సీతంపేట ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీతంపేట, ఐటిడిఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు.అడ్డంగి రెవిన్యూ గ్రామంలో ఉన్న తమ భూములకు డీకేటి పట్టాలు ఇప్పించాలని కొత్తూరు మండలం ఇరుపాడు కొత్తగూడ గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.హిరమండలం మండలం దెబ్బగూడ గ్రామానికి చెందిన పెద్దింటి గోపాలరావు తమ గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ బిల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.సీతంపేట మండలం జజ్జువ గ్రామానికి చెందిన సవర అనిల్ కిండంగి నుంచి జజ్జువ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరారు.శంభం పంచాయతీ బుక్కిడుగూడ గ్రామానికి చెందిన సవర సునీత ఆశావర్కర్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు, ఈఈ రమాదేవి, డిడి అన్నదొర పీహెచ్ఓ గణేష్, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిప్యూటీ డిఇఓ నారాయుడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయమం సన్నిధిలో మందుబాబు హల్ చల్..

విశాలాంధ్ర - వై.రామవరం : పరమ పవిత్ర మైన శివాలయం చెంతనే మందుబాబులు మందు కొడుతూ విహారా యత్రికులను హడలెత్తించిన సంఘటన ఆదివారం పూతి గుంట శివాలయం వద్ద చోటుచేసుకుంది. పూతి గుంటకు సమీపంలోనే చవితిదిబ్బలులో బ్రాండీషాప్ ఉంది కార్తీకమాసం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు విహారాయత్రికులతో పాటు భవాని,అయ్యప్ప మాలలు ధరించినవారు ఇక్కడకు వచ్చి స్వామిని దర్శించి కుంటారు. ఇక్కడ ఉన్న జలపాతాల లో సందడి చేసే సమయం లో కొందరు మందు బాబు ఈ విధంగా చిందులు వేస్తూ కేకలు వేయడంతో భక్తులు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన చెందారు.

జిల్లా పంచాయతీ అధికారిగా కొండలరావు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా తమర్భ కొండలరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పంచాయతీలు పారిశుధ్య నిర్వహణ, తాగునీరు సరఫరా తదితర అంశాలలో ఆదర్శంగా నిలిచి అవార్డులు అందుకునే దశలో ఉండాలన్నారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగంగా ప్రతి పంచాయతీలో ఆహ్లాదకర వాతావరణం నెలకొనాలని ఆయన చెప్పారు. కొండల రావు అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా పనిచేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు. అంతకుముందు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో డివిజనల్ పంచాయతీ అధికారిగా, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారిగా పలు హెూదాల్లో పనిచేశారు. ఇదిలాఉండగా ఇంతవరకు ఇంచార్జి డిజిపిఓగా ఉన్న ద్వామావిడి రామచంద్రరావు రిలీవ్ కావడంతో పంచాయతీకార్యదర్శులు ఊపిరి పీల్చుకున్నారు.

మారుమూల గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ పోలీసింగ్

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా యస్ పి అమిత్ బర్దర్ ఉత్తర్వులు ప్రకారం, చింతూరు సబ్ డివిజన్ ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, ఆధ్వర్యంలో సోమవారం చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామమైన లంకపల్లి(గుత్తి కోయ) గ్రామము, పేగ పంచాయతీ లో చింతూరు సర్కిల్ సిఐ టీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు, చిన్నపిల్లలకు అల్పాహారం , యువకులకు వాలీబాల్ ఇట్లు అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వారిని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనరాదని, మంచి విద్య అభ్యసించాలని ఉద్యోగాలు సంపాదించాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, ఎటువంటి మావోయిస్టు ప్రలోభాలకు గురికావద్దని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు సర్కిల్ సిఐ దుర్గాప్రసాద్, సిబ్బంది కానిస్టేబుల్ చందగ్రావు పాల్గొన్నారు.

ఓం నమఃశివాయ అంటూ శివాలయాలకు తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - సీతానగరం : ఓంనమశ్శివాయ, హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివాలయాలన్నీ కార్తీక మాస మూడో సోమవారంనాడు కిటకిటలాడాయి. భక్తులు పెద్దఎత్తున వేకువ జాము నుండే శివాలయాలకు తరలివచ్చారు. పలు గ్రామాల్లో సువర్ణముఖినదీ పరివాహక ప్రాంతంలో స్నానాలుచేసి ఆలయాలకు తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని సువర్ణ ముఖేశ్వర స్వామి ఆలయంలోనూ, గుచ్చిమి రామలింగేశ్వరస్వామి ఆలయంలోనూ, కాసాపేట కాశీవిశ్వేశ్వర స్వామిఆలయంలోనూ, మరిపి వలస భువనేశ్వర స్వామి ఆలయంలోనూ, నిడగల్లు, తామరకండి, గెద్దలుప్పి, బూర్జ, కోటసీతారాంపురం, జానుమల్లువలస, గాదెలవలస తదితర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉదయం పూట నుంచి రాత్రి వరకు పూజలు చేశారు. మూడవ సోమవారం కావడంతో భక్తులు ఉపవాసాలు ఉండే పూజలు చేశారు. నదులవద్ద కార్తీకదీపాలను అరటి డొప్పలో విడిచి పెట్టారు. పెద్దఎత్తున శివస్వాములు, అయ్యప్ప స్వాములు కూడా శివాలయాలకు దర్శనానికి తరలివచ్చారు.

ఆధార్ సెంటర్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బలిజిపేట : పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల యొక్క ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ను త్వరిత గతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం అన్నారు. విద్యార్థుల పుట్టినతేదీ, పేరు, చిరునామా తదితర మార్పులకు సంబంధించి ఈ ఆధార్ సెంటర్లలో సరి చేయడం జరుగుతుందన్నారు.ఇందుకోసం ఆన్లైన్లో తీసుకున్న జనన ధ్రువపత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. బర్త్ సర్టిఫికెట్ ఆధారంగా మార్పులు చేర్పులు ఆధార్ సెంటర్లో చేయడం జరుగుతుందన్నారు.ఈనెల 19నుండి 22వరకు మరల 26 నుండి 29వరకు వంతరాం,ఎన్ ఎన్ వలస, పెద పెంకి, బలిజిపేట, చిలకలపల్లి, నారాయణపురం, అజ్జాడ, అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు పనిచేస్తాయన్నారు.కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విఆర్ఏల అక్రమ అరెస్టులు సరికాదు

విశాలాంధ్ర - కురుపాం : వీఆర్ఏల అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు అన్యాయమని మన్యం జిల్లా వీఆర్ఏల సంఘ అధ్యక్షులు జి.ఈశ్వరరావు అన్నారు. సోమ వారం సాయంత్రం మండల కేంద్రంలో గల తహిశీల్దార్ కార్యాలయం వద్ద మండలంలో గల వీఆర్ఏలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ శాంతియుతంగా వీఆర్ఏల సమస్యలపై రాయబారానికి వెళ్లడానికి రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన నేపధ్యంలో బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న వీఆర్ఏలను అందరిని కూడా ఎక్కడకక్కడ గృహనిర్బంధాలు, అరెస్టులు చేయడం ప్రభుత్వానికి సమంజసం కాదని ఎందుకంటే ధర్నాలు చేస్తామని రాస్తారోకోలు చేస్తామని ఎక్కడా మేము తెలియజేయలేదని మా సమస్యలు తెలియజేయడానికి శాంతియుతంగా రాయబారానికి వెళ్లడానికి సిద్ధమైన నేపథ్యంలో ప్రభుత్వం ఇలా చేయడం సమంజసం కాదని ప్రభుత్వం దిగివచ్చి తక్షణమే వీఆర్ఏల హక్కులు అమలు చేయాలని లేనిచో వీఆర్ఏల హక్కులు సాధన కోసం ఎంత దాకైనా వెళ్లడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వీఆర్ఏలు పాల్గొన్నారు.

అందరూ స్వచ్ఛ సుందరపై ఖచ్చితంగా పని చేయాలి



విశాలాంధ్ర - కురుపాం : ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అప్పుడే స్వచ్ఛ సుందర సాధ్యమని ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ కె.రామచంద్రరావు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల అధికారులకు, సర్పంచ్లకు స్వచ్ఛ సుందర కార్యక్రమంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పార్వతీపురాన్ని కలెక్టర్ స్వచ్ఛ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. దానిని తూచా తప్పకుండా ప్రతి ఒక్కరూ కృషిచేసి వారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వారి పరిసరాలు వారి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉంచడం ద్వారానే మార్పు సాధ్యమై జిల్లా అంతా స్వచ్ఛ సందర్ జిల్లాగా మారుతుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, స్వచ్ఛ సుందర అడ్వైజర్ జి. శ్రీనివాసరావు, జట్టు ఆశ్రమ సభ్యురాలు పద్మావతి, ఐదు మండలాల ఎంపీడీవోలు, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

అంపావల్లి గ్రామంలోఖరీఫ్ 2024-25 పంటకోత ప్రయోగం



విశాలాంధ్ర - బలిజిపేట : ఖరీఫ్ 2024-25 పంట కోత ప్రయోగంలో భాగంగా అంపావల్లి గ్రామంలో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాండమ్ నెంబర్ పద్ధతుల్లో సర్వే నెంబర్ 86-21 లో ఈ పంట కోత ప్రయోగం బంకూరు గౌరునాయుడు అనే రైతు పొలంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 5ల5 చదరపు మీటర్లు దూరంలో ప్రయోగం నిర్వహించగా సుమారు 14.800 కేజీల దిగుబడి వచ్చినది. దీని ప్రకారం ఎకరానికి సుమారు 2397.6 కేజీల దిగుబడి అంచనా వేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మూడద్ల శ్రావణ్ కుమార్ నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

విధిగా హౌస్ హోల్డ్ సర్వే చేయించాలి



విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం పంచాయితీ దేవీపట్నం గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు బుధవారం గోకవరం గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీ కు రేషన్ కార్డులో ఎవరో ఒక్కరు వచ్చి హౌస్ హెూల్డ్ సర్వేను చేయించుకోవాలని సర్పంచ్ కుంజం రాజామణి తెలిపారు. ఈ సర్వే చేయించు కోవడం వలన ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సర్వే చేయించుకోకపోతే పథకాలు దూరమవుతాయి. పంచాయతీలో మిగిలిన గ్రామాలకు ఈ సర్వే జరుగుతుంది. కాబట్టి బుధవారం ప్రతి ఒక్కరు రావాలని కోరుతున్నాం.

23న జాబ్ మేళా

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. హెచ్. చలపతిరావు తెలిపారు.ఈ జాబ్ మేళా లో ఐసాన్ ఎక్స్పరియన్సెస్లో టెలిసేల్స్ రిప్రెజెంటేటివ్, టారుస్ కంపెనీలో బి.పి.ఒ (ఇంగ్లీషు, తెలుగు), నిట్ ఐసిఐసిఐ బ్యాంక్లో రిలేషన్ షిప్ మేనేజర్, అరబిందో ఫార్మాలో కెమిస్ట్, ఇండో ఎం.ఐ.ఎం, హెూండాయ్ మోబీస్, ఇన్ఫిలోమ్ ఇండియా ప్రై?లి, పానాసోనిక్, ఇసుజు మోటార్స్ లిమిటెడ్ కంపెనీల్లో టెక్నీషియన్, టాటా కెమికల్స్ లిమిటెడ్లో ప్యాకింగ్ అసిస్టెంట్ మరియు ఇండసాకాఫీ (ప్రై?లి?లో టెక్నీషియన్, ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టీ.ఐ, డిప్లొమో, ఏదైనా డిగ్రీ, బి.టెక్ మరియు ఎం.ఎస్.సి ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.12,000/- నుండి రూ.25,000/- వరకు జీతం ం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థు లందరు సర్టిఫికెట్స్ జెరాక్సతో హాజరుకావలనిమరిన్ని వివరాలకు సెల్:9491571727 నంబర్ను సంప్రదించాలన్నారు.

జీసీసీ సొసైటీ ఎన్నికల నామినేషన్లలో 3 తిరస్కరణ

విశాలాంధ్ర - సీతంపేట : గిరిజన సహకార సంస్థ సొసైటీ ఎన్నికలు 2024 సంవత్సరంలో. ఈ ఎన్నికలకు శనివారం 9 మంది నామినేషన్లు వేయడం జరిగిందని ఎన్నికల అధికారి జి. విజయ కుమారి తెలిపారు. తదుపరి నామినేషన్ వేసిన వారు యొక్క వ్యక్తిగత సమాచారం పరిశీలించగా మూడు అప్లికేషన్ తిరస్కరించబడ్డాయని జీసిసి మేనేజర్ డి. కృష్ణారావు తెలిపారు. బిడ్డక. కృష్ణారావు, పాలక. ఆదినారాయణ, పత్తిక సింహాచలం యొక్క అప్లికేషన్ తిరస్కరించ బడ్డాయి మిగతా ఆరుగురు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు మూటక. ఎండయ్య, మూటక. రత్నా లమ్మ, ఊయక. సింహాద్రి, పిరబోను. శ్రీనివాసులు, కుండంగి.బలరాం, కోరంగి రామారావు జిసిఎంఎస్ సొసైటీ ఎన్నికలకు అర్హులని డి. కృష్ణ జిసిసి మేనేజర్ తెలిపారు.

విద్యార్థినులకు జుత్తు కత్తిరించడంపై నివేదిక కోరిన ఏపీ ఎస్సిపిసిఆర్

విశాలాంధ్ర - విశాఖపట్నం : అల్లూరి సీతారామ జిల్లాలోని జి.మాడుగుల కేజీబివి పాఠశాల పాఠశాల ప్రిన్సిపల్ ఇటీవల విద్యార్థినులకు జుత్తు కత్తిరించడం వ్యవహారం వివిధ పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయింది,దీనికి సంభందిత వివరాలు నివేదికను త్వరితగతిన తమ కమిషన్ కు అందించాలని సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ విద్యార్థినులపై ఇటువంటి క్రమ శిక్షణా చర్యలు పేరిట మానసిక వేధింపులు తగవని అన్నారు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్,జిల్లా అధికార అధికార యంత్రాంగం సమర్పించే నివేదిక ఆధారంగా సంభందిత వ్యక్తులపై క్రమ శిక్షణా చర్యలుతో పాటు వివిధ క్రిమినల్ చర్యలకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు.

మూడు పంచాయతీల్లో ఆదార్ సేవలు

విశాలాంధ్ర - అనంతగిరి : నవంబర్ 18 మండల పరిధిలో ఈనెల 19 నుంచి 22 వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అనంత గిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు. మండలంలో అనంతగిరి కాశీపట్నం పినకోట సచివాలయం ల్లో ఆధార సేవలు అందించడం జరుగుతుందని జరుగుతుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ముఖ్యంగా నూతన ఆధార్ నమోదుకు, పుట్టినరోజు ధ్రువ పత్రం తల్లితండ్రుల ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు వంటిది ఉండాలని తెలిపారు.

శరభన్నపాలెంలో మరో ధాన్యం కొనుగోలు కేంద్రంకు ప్రతిపాదన

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలో ఇప్పటివరకు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు అదనంగా మరో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతిపాదనలు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని డి.ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వ్యవసాయ అధికారిని డి.ఉమాదేవి మాట్లాడుతూ కొయ్యూరు మండల కేంద్రం తో పాటు చింతలపూడి అదనంగా శరభన్నపాలెం లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు వీటిపై ఉన్నత అధికారుల నుండి అనుమతులు రాగానే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. వ్యవసాయ రైతులు దళారులు బారిన పడి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యమును విక్రయించాలని ఆమె సూచించారు.

కెజీబివి ప్రత్యేక అధికారిపై చర్యలు చేపట్టాలి : పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలంలో జిఎం కొత్తూరు గ్రామ సమీపమున గల కస్తూరిబ గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు సందర్శించారు. కెజీబీవీలో చదువుతున్న ఇంటర్మీయెట్ విద్యార్థినులు సకాలంలో అసెంబ్లీకి రాలేదని దండించి, జుత్తు కర్తించిన ప్రత్యేక అధికారి సంఘటనపై బాధిత విద్యార్థినులకు వాకబు చేశారు. కార్తీక పౌర్ణమి శుక్రవారం రోజున ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపు విద్యార్థినులు తగినన్ని వాచ్ రూమ్లు లేక పోవటం వలన కాలకృత్యాలు తీర్చుకొని స్నానాలు చేయటం ఆలస్యమైందని, ప్రత్యేక అధికారి సాయి ప్రసన్న కోపగించుకొని మరొక ముగ్గురు ఉపాధ్యాయురాళు కలసి 18మందిని కొట్టి, మండుటెండలో నిలచోబెట్టి, తమ జుత్తు కత్తిరించారని, ఒక విద్యార్థినీ అరోగ్య బాగులేక బాధపడుతూ వేడుకున్న మన్నించకుండా ఇబ్బందికి గురి చేశారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ముందుగా కెజీబివీలో పని చేస్తున్న టీచర్లును వాస్తవ సంఘటనలు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేజీబీవీలో విద్యార్థినీలను మానసిక ఇబ్బందులకు గురవుతున్నా టీచర్లును వాస్తవ సంఘటనలు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేజీబీవీలో విద్యార్థినీలను మానసిక ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారి నారా లోకేష్కు పట్టవా ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలోను, వసతి గృహాల్లోను గురుకులాల్లో చాలా మంది మృత్యువాత పడుతున్నారని కనీస చర్యలు చేట్టటం లేదని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అన్ని విద్యాలయాల్లో వైద్య సిబ్బందిని నియమించి, తరచూ వైద్య వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి అనారోగ్యంతో ఉండే పిల్లలకు వైద్య సదుపాయాలు సమకూర్చేవారని, ప్రస్తుత ప్రభుత్వంలో విద్య, ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. కెజీబివీలో ఇంటర్మీడియెట్ విద్యార్థినులను దండించి, జుత్తు కత్తిరించిన సంఘటనపై ప్రత్యేక అధికారిపై చర్యలు చేట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎస్టీ, ఎస్సీ చట్టం అమలు గూర్చి అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు ఐటిడిఎలోని ఫ్లడ్ కంట్రోల్ రూంలో ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెసిగేషన్ డిపార్ట్మెంట్ ఏ.పీ.సి.ఐ.డి, ఎడిషనల్ డి.జి.పి రవిశంకర్ అయ్యన్నార్, ఐ.జి.పి వినీత్ బ్రిజ్లాల్, ఉత్తర్వులపై రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం,క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్, ఆడిషనల్ యస్.పి అస్మ ఫర్హీన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు అత్యాచార నిరోధక చట్టంపై సోమ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఐటిడిపిఓ అపూర్వ భరత్, ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, చిచ్చుడి మురళి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మాణిక్యం, రంపచోడవరం పిపి రవికుమార్, ఆర్ ఐ విగ్నేష్, చినవీరభద్రం, సర్పంచ్ కారం కన్నారావు, పి పి రవీంద్ర, ఎస్పైపి. రమేష్ కుంజ శీను, పూనెం చిన్న వీరభద్రం తో పాటు 300 మంది సదస్సులు పాల్గొన్నారు.. అస్మ ఫర్హీన్ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న నేరాలు గురించి వాటి నుండి చట్టరీత్యా వారికి ఎలా రక్షణ లభిస్తుందో వివరాలు తెలుసుకోవడం కోసం ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియపరిచినారు. అలాగే రావులపాలెం, అమలాపురం, కొవ్వూరు, నిడదవోలు, తణుకు లో ఎస్సీ ఎస్టీ లపై అవగాహన సదస్సు నిర్వహించిన విషయం వివరించారు. యస్ టి యస్ టి కేసులలో అరెస్టులు జరిగినప్పటికీ ట్రయల్ సమయంలో సాక్ష్యం సరిగా చెప్పకపోవడం వల్ల కేసులలో శిక్షలు పడటం లేదని బాధితులు, సాక్షులు కోర్టుకు వచ్చి సాక్ష్యం సరిగ్గా చెప్పాలని తెలియజేశారు. ప్రత్యేకంగా ఎస్టీల పై చట్టరీత్యా వారికి ఎలా రక్షణ లభిస్తుందో, వారి హక్కుల గురించి వివరించారు.చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతు యస్ సి ఎస్ టి చట్టంలోని నిబంధనల గురించి , విద్య తప్పనిసరి, విద్య లేకుండా విజయం లేదు, డా. బి.ఆర్ గురించి అంబేద్కర్ జీవిత పోరాటాలు, పాఠశాల విద్యలో అతను అంటరానితనం కారణంగా బహిష్కరించబడ్డాడు, ఎస్టీలపై అవగాహన కల్పించడం మంచి విషయం, కమ్యూనికేషన్ అవసరం, రాత పరీక్షకు సంబంధించి, జ్ఞానాన్ని పొందే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి, ఈ సమావేశాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.సదస్సులో హాజరైన వారందరికీ సిఐడి డిపార్ట్మెంట్ వారు భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. తదనంతరం ఆన్లైన్ ఎగ్జామ్స్ పెట్టి అందులో అత్యధిక మార్కులు వచ్చిన వారికి మెమొంటోలు ఎడిషన్ ఎస్పి సిఐడి బహూకరించడం జరిగింది.అవగాహన సదస్సు అనంతరం ఈ సదస్సులో ప్రసంగించిన వక్తలు అందరిని ఎడిషన్ ఎస్పి సిఐడి సాలువాలుతో అలంకరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిఐడి ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు విక్రయం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రం వద్ద మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ద్వారా వండించే పంటలను మార్కెటింగ్ విక్రయించడం యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో ఎటువంటి రసాయన ఎరువులు పురుగు మందులు లేకుండా పూర్తిస్థాయిలో ప్రకృతి పద్ధతిలో పండించే పంటలను రైతులు తింటూ మిగిలిన పంటలను ప్రతి సోమవారం మార్కెటింగ్ చేయడం జరుగుతుంది. ఇకనుండి ప్రతిరోజు కూడా ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా వండించే పంటలను మార్కెటింగ్ చేయుటకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. ఇందులో వంకాయలు, బెండకాయలు, గోరుచిక్కుడు, దొండకాయలు, చిక్కుడుకాయలు, అరటికాయలు, ఆకుకూరలు, చినుములు, కొర్ర బియ్యము, సామ బియ్యము, ఊద బియ్యము, ఆరికలు బియ్యము, రాగి పిండి, చిరుధాన్యాలతో తయారుచేసిన తిని బండరాలు, జంతికలు, పల్లీల లడ్డు, బిస్కెట్స్, మిక్సర్ లభిస్తాయి. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జి కమిడి భూషణ్ హెచ్ఎం టి గౌరీ ఐ సి ఆర్ పీస్, దీవ, కత్రకభాస్కరరావు, తాడంగికామయ్య, ఆరిక సతీష్ , చామంతి, దేవిక పాల్గొన్నారు.

కాఫీ పంటకు అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు ఉంది

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల పరిధిలో గల సుజన కోట పంచాయతీ కేంద్రంలో కొత్త సృజన కోట గ్రామ కాఫీ పండించే రైతులతో కాఫీను అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కాఫీ అనుసంధాన కార్యకర్తలు తెలిపారు. మండలంలోని సుజనకోట పంచాయతీ పరిధిలో గల కొత్తసుజనకోట గ్రామంలో కాఫీ లైజెన్ వర్కర్స్, జిసిసి సిబ్బంది సంయుక్తంగా కాఫీ మార్కెటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాఫీ రైతులకు కాఫీ మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతులనుద్దేశించి జీసీసి కాఫీ సీబంది మాట్లాడుతూ కాఫీ రైతులు పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి బేబీ పల్పర్ లో ఆడించి పది నుంచి పన్నెండు రోజులు డ్రాయింగ్ యార్డ్ లో ఆరబెట్టుకొని గిరిజన సహకార సంస్థలో విక్రయిస్తే రైతులకు అధిక ధరలు లభిస్తుందన్నారు. మట్టి నేలలో, పశువులశాల పక్కన, పేడ నీళ్లు చల్లిన ప్రదేశంలో కాఫీ పండ్లను ఆరబెట్టకూడదని దీనివల్ల కాఫీ పళ్ళ నాణ్యత తగ్గి రైతులు నష్టపోతారన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో అరేబికా పార్చిమెంట్ కాఫీ 285, చెర్రీ కాఫీ 150 రూపాయలు, కాఫీ పళ్ళను 44 రూపాయలతో ఐటీడీఏ ఆధ్వర్యంలో జీసిసి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాఫి లైజెన్ వర్కర్స్ సమ్మారెడ్డి ఈశ్వరరావు, పల్లుల జగ్గన్నాం, కాఫీ రైతులు మతం ఆదినారాయణ పడాల్, సోలగం గాసిరాందొర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - సీతానగరం : ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణ జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ఐ లంక శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మండలంలోని అంటిపేట కూడలివద్ద, ఆర్ వెంకంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా యువత, వాహనదారులు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి వాహనాలు నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు పెద్ద ఎత్తున నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అన్ని వర్గాలవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్ళవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎస్ఐలక్ష్మణరావులు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు, వాహనదారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పానీయాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని సున్నవారి గూడెం ఆశ్రమపాఠశాలలో సోమవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు సవలం అబ్బులు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వారి భావితరాలకు ముందు చూపుగా బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ యువత ప్రస్తుతం మత్తు పానీయాలకు డ్రగ్స్కు అలవాటు పడుతున్నారనీ వాటిని వీడినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందని చదువుకునే వయసులో చదువుకుంటే మన దేశానికి మంచి సేవ చేసే గొప్ప ఉద్యోగాలలో ఉంటూ మన ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తారని, అలాగేవాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అతివేగం అతి ప్రమాదమని తెలియజేశారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - గంగవరం : శాఖ గ్రంథా లయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజున పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయంలో చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి నట్లు శాఖ గ్రంథాలయ అధికారి గంగా భవాని తెలిపారు. ఈ పోటీలకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలి కల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగా ఈ పోటీలను పాఠశాలల ఉపా ధ్యాయులు ఏ.ప్రసాద్, శివకుమార్ పర్యవేక్షించారు.

గ్రంథాలయంతో ఎన్నో ఉపయోగాలు

విశాలాంధ్ర - వై.రామవరం : గ్రంథాలయం లో పుస్తక పఠనం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అని శాఖా గ్రంథాలయం అధికారిని జార్తా సత్యవతి తెలిపారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమ వారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజపు రోభివృద్ధికి జ్ఞానమే మూలమన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఈశ్వరకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంను నేడు మంగళవారం నాడు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఓ. ప్రభాకరరావుతెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అన్నిమండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. నవంబరు 19 నుండి డిసెంబర్ 10వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద దీనిని చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు. బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని తెలిపారు. మరుగుదొడ్ల వినియోగం ఆత్మ గౌరవం పెంపొందిస్తుందని ఆయన పేర్కొంటూ ప్రజలు అందరికి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. మహిళలు, బాలికలు బయటకు వెళ్లడం భద్రత రీత్యా కూడా మంచిది కాదని ఆయన చెప్పారు. నవంబరు 19 నుండి డిసెంబరు 5 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు జారీ, మరుగుదొడ్లను అందంగా తీర్చిద్దడం తదితర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని చెప్పారు. డిసెంబరు 6నుండి 9వరకు మరుగుదొడ్ల వినియోగం పై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రాన్ని స్వచ్ఛ సుందర పార్వతీపురంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

తొమ్మిది మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర - గరుగుబిల్లి : మండలంలోని వల్లరిగుడబలో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి బెల్ట్ షాపును నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 9మద్యం సీసాలను స్వాధీనపరచుకోవడం జరిగిందని సిఐ పద్మావతి తెలిపారు. సీతానగరం ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం అమ్మ కాలు, నాటు సారాయి విక్రయాలు జరిగినచో మరియు ప్రైవేట్ మద్యం షాపుల్లో ఎంఆర్పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించినచో 944090 2373 నెంబర్కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.